'అంబేద్కర్ సూక్తులే స్ఫూర్తి'


అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద్, దళిత సంఘాల నాయకులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

దుండిగల్, డిసెంబర్ 29 :' నీకోసం జీవిస్తే నీలోనే నిలిచిపోతావు.. అదే జనం కోసం జీవిస్తే జనంలో నిలిచిపోతావు' అని మహానుభావుడు డా.బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన సూక్తులు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీ ఫేజ్ -1లో దళితసంఘాల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రత్న అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేడు మహిళలకు అందుతున్న రిజర్వేషన్లు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందన్నారు. అంబేద్కర్ దూరదృష్టితో రాజ్యాంగలో పొందుపరిచిన ఆర్టికల్ - 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం సాధించగలిగామన్నారు. అంబేద్కర్ గౌరవార్థం 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసి వారికి సముచిత స్థానం కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఇప్పటికే 16 మంది మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేసి స్ఫూర్తిగా నిలిచిన అంబేద్కర్ విగ్రహాల దాత, నిజాంపేట్ దళిత సంఘం అధ్యక్షుడు మేకల నాగేశ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు ఆవుల పావని జగన్‌యాదవ్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు చంద్రగిరి సతీశ్, సాంబశివారెడ్డి, బిక్షపతి, ముత్యాలు, జలగం చంద్రయ్య, అంబేద్కర్ సంఘం గౌరవాధ్యక్షుడు కుంటపల్లి రమేశ్, అధ్యక్షుడు దాసరి మల్లేశ్, ఉపాధ్యక్షుడు మధు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి దాదిమాల సూరి, దేవరాయ యాదిగిరి, దేవరాయ మల్లేశ్ పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ :సంఘాల ప్రతినిధులు సేవ, సంక్షేమానికి కృషిచేయాలని ఎమ్మెల్యే వివేకానంద్ సూచించారు. జగద్గిరిగుట్ట పోతులూరి వీరబ్రంహేంద్రస్వామి క్యాలెండర్ క్యాంప్‌ఆఫీస్‌లో ఆవిష్కరించారు. ఆలయ ప్రతినిధులు హనుమంతుచారి, మహేంద్రచారి, తిరుపతిచారి, తాటికొండ శ్రీశైలం, శివరాములు, రమణాచారి, సదనాంద్, రత్, మధు, శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

- మాణిక్యనగర్ వెల్ఫేర్ అసోషియేషన్ క్యాలెండర్ ఎమ్మెల్యే ఆవిష్కరించగా సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

ఎంఆర్.కల్యాణిని సత్కరిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ బండి రాజు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 29: ఢిల్లీలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకలకు వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఎంఆర్. కల్యాణి ఎంపికైంది. దీంతో పాఠశాల ప్రిన్సిపాల్ బండి రాజు, ఉపాధ్యాయులు విద్యార్థినికి అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.జగన్, డా. ప్రదీప్, డా. హరిత, వైస్ ప్రిన్సిపల్ డా అడవి రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

హన్మంత్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న మిత్రులు.

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 29: తమతో పాటు చదువుకున్న మిత్రుడు మృతి చెందటంతో తోటి మిత్రులు ఆ కుటుంబానికి అండగా నిలిచి ఆదుకున్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎదులాబాద్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1995-96 బ్యాచ్‌కు చెందిన కామరాజు హన్మంత్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థి మిత్రులు అతని కుటుంబానికి రూ.35 వేల నగదును ఆర్థిక సహాయంగా ఆదివారం అందజేశారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

మేడ్చల్, డిసెంబరు 29 : గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి 33 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో పలు 11కేవీ ఫీడర్లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధించనున్నట్టు రూరల్ వపన్‌చందు ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ఐడీఏ బాసరేగడి, ఏజీఎల్ అయోధ్య, బాసరగేడి ఫీడర్లకు సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం విధిస్తున్నామన్నారు. ఆయా ఫీడర్ల పరిధిలో ఉన్న అయోధ్య క్రాస్ రోడ్డు, జ్ఞానాపూర్, బాసరేడి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం అమలవుతుందని ఆయన వివరించారు.

నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, డిసెంబర్ 29: కీసరగుట్టలో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తాం:ఎమ్మెల్యే

నేరేడ్‌మెట్‌లోని శ్రీకాశీ విశ్వనాథ ఆలయం అభివృద్ధికి ఆర్థిక సాయం చేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 29: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వనాథ ఆలయ అభివృద్ధికి రూ.2లక్షల ఆర్థిక సహాయం ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, అలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గానికి ఎమ్మెల్యే అభినందనలు

నేరేడ్‌మెట్: వినాయకనగర్ డివిజన్ శివానగర్ ఫేస్ 2 కాలనీ నూతన కార్యవర్గం ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షునికిగా బి. రమేష్, వైస్ ప్రెసిడెంట్ ఎస్. మల్లేష్ యాదవ్, జనరల్ సెక్రటరిగా ప్రభాకర్, జాయింట్ సెక్టరి బి. బ్రహ్మచారి, ట్రేజరర్ ఎస్. వినోద్‌కుమార్, జాయింట్ ట్రెజరర్ ఎన్. నవీన్‌కుమార్, ఈసీ మెంబర్లుగా సాయి మల్లేష్, జి. సత్యనారాయణ, నరసింహ, వెంకటేష్ చారి, డి. వెంకటేష్, నరసింహ తదితరులు నియామకమయ్యారు. ఈసందర్భంగా ఆదివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి వారిని అభినందించారు. ఎలాంటి సమస్యలున్నా నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా భరత్ కుమార్

ఘట్‌కేసర్,డిసెంబర్29: పోచారం మున్సిపాలిటీ సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తోట భరత్ కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల ప్రతినిధులు ప్రకటించారు. ఇటీవల ఓట్ల లెక్కింపులో గందరగోళం నెలకొన్నదని తిరిగి రీకౌంటింగ్ చేయాలని భరత్‌కుమార్ వర్గం డిమాండ్ చేసింది.

ఈ నేపథ్యంలో అసోసియేషన్ కార్యాలయంలో బ్యాలెట్ డబ్బాలను భద్రపరిచి తాళం వేశారు.ఆదివారం ఎన్నికల ప్రతినిధులు శృతి,రఫిక్‌లు(మరో ప్రతినిధి హాజరు కాలేదు) అధ్యక్ష స్థానానికి వచ్చిన ఓట్లను అందరి సమక్షంలో లెక్కించారు. హరిప్రసాద్‌కు 350ఓట్లు రాగా, భరత్ కుమార్‌కు 352 ఓట్లు వచ్చినట్లు ఎన్నికల ప్రతినిధులు ప్రకటించారు. అధ్యక్షుడుగా తోట భరత్ కుమార్ 2 ఓట్ల తేడాతో గెలుపొందినట్లు ప్రకటించి ధ్రువీకరణ పత్రాన్ని అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం మద్దతు దారులు భరత్‌కుమార్ ప్యానెల్ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దతు దారులు వెంకట మాధవ రెడ్డి, బద్ధం వెంకట్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, రాజేష్ రెడ్డి,కాలనీవాసులు పాల్గొన్నారు.

తోట భరత్ కుమార్‌కు మద్దతు తెలుపుతున్న కాలనీ వాసులు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి


మర్రిపల్లిగూడలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు, పాల్గొన్న నాయకులు.

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 29: నీలిమా దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు చిలుగూరి మంకయ్య, మాజీ ఎంపీటీసీ మంకం రవి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ మర్రిపల్లిగూడలో నీలిమా దవాఖాన ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం జరిగింది. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు గాను ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించటంతో పాటు 50 శాతం సబ్సిడీ కార్డులను అందజేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దవాఖాన సీఈవో డాక్టర్ నీలిమా మాట్లాడుతూ తమ దవాఖాన ఆధ్వర్యంలో జిల్లాలోని పలు గ్రామాల్లో 80 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి 40 వేల మందికి పైగా వైద్యం అందించినట్లు చెప్పారు. 50 శాతం రాయితీ కార్డులతో వేల మందికి ప్రయోజనం కలిగినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ నిర్వాహకుడు భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాన్స్ అగర్వాల్ నీరజ్ జోడికి రజత పతకం


రజత పతకం అందుకున్న దివ్యాన్స్ అగర్వాల్ , నీరజ్ జోడి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 29: నేపాల్ వేదికగా జరిగిన యోనెక్స్ సన్‌రైస్ నేపాల్ జూనియర్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నీలో హార్ట్‌ఫుల్‌నెస్ గ్లోబల్ బ్యాడ్మింటన్ అకాడమికి చెందిన క్రీడాకారులు రజత పతకం కైవసం చేసుకున్నారు. ఆదివారం నేపాల్‌లో జరిగిన డబుల్స్ జోడీ భవ్యచాబ్ర, పరం చౌదరితో దివ్యాన్స్ అగర్వాల్ , నీరజ్ కేశ్రీ జోడి తలపడగా 21-17.21-15 అద్భుతంగా ప్రదర్శించి దివ్యాన్స్ అగర్వాల్, నీరజ్ కేశ్రీ రన్నరప్‌గా నిలిచారని అకాడమి స్పోర్ట్స్ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాడమికి మొదటిసారి టైటిల్ రావడం సంతోషకరంగా ఉందని తెలిపారు. ఇలాంటి విజయాలు మరెన్నో సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.

దేవరయంజాల్‌లో ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రచారం

దేవరాయంజాల్‌లో త్రైత సిద్ధాంతం భగవద్గీతను ప్రచారం చేస్తున్న సభ్యులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 29: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేధిక ఆధ్వర్యంలో శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామి రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను దేవరయంజాల్‌లో ఆదివారం ప్రచారం నిర్వహించారు. షామీర్‌పేట్ మండలం దేవరాయంజాల్ లో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక హైద్రాబాద్ కమిటీ ఆధ్వర్యంలో గ్రంథాల విశిష్టతను ప్రచారం చేసి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గిరి, సభ్యులు నర్సింహ చారి, కుమార్, పవన్, అమరేందర్, శ్రీనివాస్, మధు, శోభ, రామ, జ్యోతి, నాగమణి, లక్ష్మి, అజయ్, హరికలు పాల్గొన్నారు.

ఏకశిల నగర్ సమస్యలను పరిష్కరించాలి

ఏకశిల నగర్ ప్లాట్ ఓనర్ల సమావేశంలో పాల్గొన్న ప్లాట్ల యజమానులు

ఘట్‌కేసర్,డిసెంబర్29: పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ పరిధిలోని ఏకశిలనగర్‌లో సమస్యలను అధికారులు పరిష్కరించాలని ప్లాట్ ఓనర్లు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్లాట్ ఓనర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాట్ ఓనర్లు మాట్లాడుతూ ఏకశిల కాలనీకి రెవెన్యూ పరంగా చిక్కులు ఉన్నాయని,వీటన్నింటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. సర్వే నంబర్ 739,749 రెసిడెన్సియల్ స్థలంలో 1985 సంవత్సరంలో ప్లాట్లుగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఈ స్థలంపై కన్నేసిన ఓ బిల్డర్ తప్పుడు పత్రాలను సృష్టించి ఇండ్లు నిర్మించుకోకుండా అడ్డుకుంటున్నాడని ఆరోపించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మాణిక్యాల రావు, సభ్యులు శివారెడ్డి,మాటూరి రవి,శ్రీనివాస చారి,సుభాష్ చంద్రబోస్, ముత్తారెడ్డి,వెంకటేశ్ నాయక్,రమాణా రెడ్డి,సోమ్లానాయక్, బాల్ రాజ్,ధర్మేందర్,గోవర్ధన్‌రావు,ప్లాట్ ఓనర్లు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

మేడ్చల్, డిసెంబరు 29: ఆర్టీసీ ప్రయాణికుల ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి సోమవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 3 నుంచి 4 గంటల వరకు కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రయాణికులు సమస్యల పరిష్కారానికి, సూచనలు, సలహాలు ఇచ్చేందుకు 9959226152 నెంబరుకు ఫోన్ చేయాలని సూచించారు.

దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

రామంతాపూర్,డిసెంబర్29:మాదక ద్రవ్యాలు వాడుతూ, దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జర్నలిస్టు విజయేందర్‌రెడ్డి ఆదివారం డీజీపీ జితేందర్‌కి ఫిర్యాదు చేశారు. రామంతాపూర్ భగాయత్‌లోని సాయి కృష్ణానగర్ కాలనీలో ఇటీవలే మాదక దవ్యాలు సేవిస్తూ దాడులకు పాల్పడిన ఘటన చోటు చేసుకుందన్నారు. పెట్రోలింగ్ వ్యవస్థ పెంచాలన్నారు.దాడులకు పాల్పడుతున్న వ్యక్తులపై నిఘూపెంచాలన్నారు.స్పందించిన డీజీపీ రాచకొండ సీపీ సుధీర్‌బాబుతో మాట్లాడి చర్యలు చేపడుతామన్నారు.సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని ప్రజల రక్షణలోముందుంటామన్నారు.

అర్ధరాత్రి ఇంట్లోకి ప్రవేశించి దాడి

మల్కాజిగిరి, డిసెంబర్ 29: అర్ధరాత్రి తలపులు తట్టి లోనికి వచ్చి దాడి చేసిన సంఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ కథనం ప్రకారం.. ఆనంద్‌బాగ్‌లో మల్లికార్జునరావు నివసిస్తున్నారు. శనివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటికి వచ్చి తలుపులు తట్టారు. మల్లిరార్జునరావుతో పాటు వారి మనువలు ఇంటి తలుపుతు తెరిచారు. ముఖాలకు ముసుగులు ధరించిన వ్యక్తులు బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించి వారిని బెదిరించి దాడి చేశారు. బంగారు ఆభరణాలతో పాటు ఇంటి పత్రాలు, సెల్ ఫోన్‌తోపాటు కొంత నగదును తీసుకున్నారు. తెల్ల కాగితంపై సంతకాలు తీసుకుని పరారయ్యారు.పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రమ దోపిడికి పాల్పడుతున్న యజమాన్యాలు

యూనియన్ అధ్యక్షులు చింతల నాగరాజు ను కలిసిన కంపెనీల జనరల్ సెక్రటరీలు

జీడిమెట్ల : కంపెనీ యజమాన్యాలు శ్రమ దోపిడికి పాల్పడుతున్నాయని కార్మిక నాయకుడు, యూనియన్ అధ్యక్షుడు చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, కార్మికుల ప్రాణాలకు భద్రత కరువైందని పలు కంపెనీల జనరల్ సెక్రటరీలు ఆదివారం చింతల నాగరాజు నివాసంలో కలిశారు. వారు మాట్లాడుతూ.. కంపెనీ యజమాన్యాలు సెఫ్టీ ప్రికాషన్స్ పాటించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు వివరించారు. నాగరాజు మాట్లాడుతూ.. కార్మికుల ప్రాణాలు అంటే కంపెనీ యజమాన్యాలకు లెక్క లేదన్నాని.. ప్రమాదాలు జరిగినప్పుడు తూ..తూ.. మంత్రంగా కార్మికుల పరిహారం ఇస్తూ చేతులు దులుపుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ యాజమాన్యాలు భద్రత విషయంలో ఏ మాత్రం రాజీ పడకుండా అన్ని సెఫ్టీ ప్రికాషన్ తీసుకుంటే కార్మికుల ప్రాణాలను కాపాడుకోగలగుతామన్నారు. ఇప్పటికైనా యజమాన్యాలు భద్రత విషయంలో సీరియస్‌గా ఉండాలని కార్మికులు తరచుగా ప్రమాదాలు జరగడం వలన భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఇలాంటి ప్రమాదాలు జరుగకుండ కంపెనీ యజమాన్యాలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

హెచ్ఎంపై దాడికి నిరసన

దుండిగల్ : ప్రభుత్వ పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ రాములుపై దాడికి నిరసనగా సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం షాపూర్‌నగర్‌లో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ.దేవదానం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెడ్మాస్టర్ (జీహెచ్ఎం) కంబలపల్లి రాములు డ్యూటీలో ఉన్నప్పుడు అయ్యప్పమాల వేసుకున్న 9వ తరగతి విద్యార్థికి కాలు తగిలించాడని దాడులకు పాల్పడడం అమానుషం అని వాపోయారు.

అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

చిక్కడపల్లి, డిసెంబర్ 29: సావిత్రి బాయిపూలే ఉపాధ్యాయ రత్న, స్వా మి వివేకానంద నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్-2025 ఎంపికకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు లయన్ డాక్టర్ ఈఎస్ఎస్ నారాయణ మాస్ట ర్ తెలిపారు. భారత మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, కుల, మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని సావిత్రిబాయి పూలే అని అన్నారు. జనవరి 3న ఆమె జయంతితోపాటు మహోతన్నతమైన ఆధ్యాత్మిక తత్వవేత్త స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఉపాధ్యాయులు, కళాకారులు, కవులు, రచయితలు, క్రీడాకారులకు సమాజ సేవకులకు ఇతర రంగాల ప్రముఖులకు సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయ రత్న, స్వామి వివేకానంద నేషనల్ ఎక్స్‌లెన్స్ అవార్డులను జనవరి 12న ప్రదానోత్సవం చేయనున్నట్లు తెలిపారు. జనవరి 5వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాల కోసం 96523 47207లో సంప్రదించాలని సూచించారు.

ప్రజల పక్షాన పోరాడే పార్టీ.. సీపీఐ

ఆర్కేపురం: సరూర్‌నగర్ కార్యాలయంలో సీపీఐ జెండాను ఎగరవేస్తున్న జంగయ్య, తదితరులు

ఆర్కేపురం, డిసెంబర్ 29 : భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను ఆదివారం సరూర్‌నగర్ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. సీపీఐ సరూర్‌నగర్ మండల కార్యదర్శి బాతరాజు నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల పక్షాన పోరాడే పార్టీ సీపీఐ అన్నారు. 1925లో పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు తెలంగాణలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా భూస్వాములపై పోరాడిందన్నారు. ఫలితంగా పది లక్షల ఎకరాలను పేదలకు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, నర్సిరెడ్డి, కరుణాచారి, శ్రీనివాస్, లింగస్వామి, శోభ, అనిత, పార్వతమ్మ పాల్గొన్నారు.

ఎల్బీనగర్ : పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు మల్లేశ్, బషీర్, రాజేందర్ తదితరులు

పోస్టర్ ఆవిష్కరణ

ఎల్బీనగర్ : భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆదివారం కొత్తపేట డివిజన్ న్యూ నాగోల్‌లోని ఎస్ఏ డాంగే భవనంలో ఆ పార్టీ కార్యదర్శి మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. సీపీఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభకు కార్యకర్తలంతా హాజరై జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జైపురికాలనీ కార్యదర్శి ఎండీ బషీర్, ఉప్పల్ మండల కౌన్సిల్ సభ్యులు రాసమల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్ ఇండియన్ రెజ్లింగ్ పోటీల్లో

హైదరాబాద్ వాసికి సిల్వర్ మెడల్

సిల్వర్ మెడల్ సాధించిన తోట సంకీర్తన్ యాదవ్

ఎల్బీనగర్, డిసెంబర్ 29: సౌత్ ఇండియన్ నేషనల్ సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్‌కు చెందిన తోట సంకీర్తన్ యాదవ్ సిల్వర్ మెడల్ సాధించి రెండో స్థానంలో నిలిచాడు. తెలంగాణ సీనియర్ రెజ్లింగ్‌లో 67 కేజీల గ్రీకో రోమన్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి రెజ్లింగ్ పోటీల్లో పాల్గొన్న సంకీర్తన్‌యాదవ్ జాతీయ స్థాయి పోటీల్లోనూ సత్తా చాటాడు. సిల్వర్ మెడల్ సాధించడంతో చైతన్యపురిలో అతడి స్నేహితులు, కుటుంబసభ్యులు, స్థానికులు సంబురాలు జరుపుకున్నారు. కాగా తోట సంకీర్తన్ యాదవ్ బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్ యాదవ్ కుమారుడు.

అయ్యప్ప స్వామికి మాజీ మంత్రి పూజలు

బడంగ్‌పేట, డిసెంబర్ 29 : మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలోని హనుమాన్ దేవాలయం వద్ద ఆదివారం అయ్యప్పస్వామి మహాపడి పూజ నిర్వహించారు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పీ. సబితాఇంద్రారెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అయ్యప్ప కృపతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.


అయ్యప్ప పూజలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

రతన్‌టాటా ఎక్సలెన్సీ అవార్డుల ప్రదానం

తెలుగు యూనివర్సిటీ : రతన్ టాటా స్వయం కృషితో ఎదిగి పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలవడంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మార్గదర్శకంగా నిలిచారని వక్తలు అన్నారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆబిడ్స్ తిలక్‌రోడ్డు బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో రతన్‌టాటా 86వ జయంతి సందర్భంగా పలువురు బిజినెస్ మేనేజ్‌మెంట్ రంగంలో సేవలందిస్తున్న పలువురు ప్రొఫెసర్లకు రతన్‌టాటా ఎక్సలెన్సీ అవార్డులను ప్రదానం చేసి సత్కరించారు. కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రతన్‌టాటా జీవిత చరిత్రపై నగరంలోని పలు ఎంబీఏ కళాశాలల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, సర్టిఫికెట్‌లను అందజేశారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటికల పురుషోత్తం, ఉన్నతవిద్యాశాఖ కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేశ్ పాల్గొని రతన్‌టాటా జీవిత విశేషాలను వివరించి స్ఫూర్తి నింపారు. ప్రముఖ ఇంద్రజాలికుడు డాక్టర్ ఎల్.ఎన్. రాజు నిర్వహించిన మ్యాజిక్ షో అలరించింది. కౌన్సిల్ కార్యదర్శి ఇట్టా ఉదయశ్రీ, ప్రోగ్రాం ఛీప్ కో ఆర్డినేటర్ డాక్టర్ రవితేజ. మేఘన, మీనాక్షి, హేమంత్ పాల్గొన్నారు.